క్లుప్తంగా

వయోజన విద్యాకేంద్రం ప్రారంభం

ఖమ్మం రాపర్తినగర్: నగరంలోని శాంతినగర్ వీధిలో స్ఫూర్తి సేవా సదన్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన వయోజన విద్యాకేంద్రాన్ని మంగళవారం కార్పొరేటర్ షేక్ మగ్బూల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరక్షరాస్యత నిర్మూలనకు వయోజన విద్యా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కో ఆర్డినేటర్ రాజాచంద్ర వయోజన విద్యా ప్రోగ్రాం ఉపయోగాలు, ఉద్దేశాలను వివరించి వయోజనులకు కిట్లను పంపిణీ చేశారు. జి.హెలెన్‌పరిమళ, వయోజన విద్యా సిబ్బంది, డివిజన్ ఆర్పీ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో సూర్యాతండా...

రఘునాథపాలెం: మండలంలోని సూర్యాతండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అంధకారంలో ఉండాల్సి వచ్చిందని గ్రామస్తులు వాపోతున్నారు. గత ఆరు మాసాలుగా అక్కడ ఉన్న 16కేవీ ట్రాన్స్‌ఫార్మర్ తరచూ ఓవర్‌లోడ్ సమస్యతో అంతరాయం ఏర్పడుతుందని చెబుతున్నారు. ఇటీవల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ లైట్లను ట్రాన్స్‌ఫార్మర్ సమస్యతో మరింత ఇబ్బంది అవుతుందని వాటి వెలుగులను నిలుపుదల చేశారు. ఈ విషయమై అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కావట్లేదని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ 65 కేవీ కోసం అంచనాలు పంపించినట్లు, దాని మంజూరులో ఎన్నికల కోడ్ అడ్డుగా ఉందని విద్యుత్ అధికారులు చెప్పారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఏడీ సంజయ్‌కుమార్‌ను వివరణ కోరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్ రాగానే ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతానికి తమ సిబ్బంది మరమ్మతులు చేసి సరఫరా అందిస్తామని తెలిపారు.

మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయండి

నేలకొండపల్లి: ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో–కన్వీనర్ వంగూరి ఆనందరావు కోరారు. మంగళవారం మండలంలోని చెన్నారంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతున్న నేపథ్యాన మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పగిడికత్తుల ఈదయ్య, తోళ్ల వెంకన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పొట్టపింజర బాలస్వామి, వీరస్వామి,పి.వెంకన్న,కె.వెంకన్న, ఎస్.మల్లయ్య, నరసమ్మ, ఎల్లమ్మ, పాల్గొన్నారు.

13 నుంచి కార్తీక మాసోత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని స్వయంభూ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటుమల్లేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 13వ తేదీ నుంచి నెల రోజుల పాటు కార్తీక మాస మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ముఖ కార్యనిర్వహణాధికారి చుండూరి రామకోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆకాశదీపంతో ప్రారంభిస్తామని తెలిపారు. 14వ తేదీ నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివరి రోజు 13న మార్గశిర శుద్ధ పాడ్యమి సందర్భంగా శ్రీభ్రమరాంబ అమ్మవారికి మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఈఓ పేర్కొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	క్రీడాకోలా
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	టైగర్

– ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	24		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	40	తోటకూర	2
దొండ	26		10
పొట్లకాయ	30	గోంగూర	3
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	30	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	16	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		20
చామగడ్డ	20	పుదీన	1
క్యారెట్	52		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

భవితకు బాటలు వేసేలా..

'సాక్షి' మీడియా ఆధ్వర్యాన మ్యాథ్ బీ పరీక్ష

- పాల్గొన్న పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు
- పోటీ పరీక్షలకు దోహదపడేలా ప్రశ్నాపత్రం
- పరీక్షకు విశేష స్పందన...
- 'సాక్షి'కి అభినందనలు తెలిపిన పాఠశాలల బాధ్యులు
- భవిష్యత్‌లో మరిన్ని పరీక్షలు నిర్వహించాలని పలువురి ఆకాంక్ష



హార్వెస్ట్ పాఠశాలలో పరీక్షను పరిశీలిస్తున్న పాఠశాల స్టూడెంట్ కో ఆర్డినేటర్ స్నేహ

ఖమ్మంసహకారనగర్: జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలో సాక్షి మీడియా ఆధ్వర్యాన నగరంలో మంగళవారం నిర్వహించిన సాక్షి మ్యాథ్‌బీ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. పలు ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరై తమ ప్రతిభకు పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల బాధ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు సాక్షి మీడియా స్పెల్ బీ, మ్యాథ్ బీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పరీక్షలు నిర్వహించాలని ఆకాంక్షించారు. నగరంలోని హార్వెస్ట్, నిర్మల్ హృదయ్ స్కూల్, సర్వజ్ఞ, రెజొనెన్స్ ఇన్ఫో, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్, త్రివేణి, నిర్మల్ హృదయ్ స్కూల్, శ్రీరామకృష్ణ విద్యాలయం, మిలీనియం, బ్లాసమ్స్ హైస్కూల్, బ్లూమింగ్ మైండ్స్ స్కూల్, బీబీఎం హైస్కూల్‌లో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల బాధ్యులు, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు.

సులభంగా రాశాను..



సాక్షి మీడియా ఆధ్వర్యాన నిర్వహిస్తున్న మ్యాథ్ బీ పరీక్ష ప్రశ్నాపత్రాన్ని అర్థం చేసుకొని సులభంగా రాశాను. తొలుత బయపడ్డాను. ఆ తర్వాత ప్రతీ అంశాన్ని శ్రద్ధగా చదివి పరీక్ష రాశాను. గణితంపై ఉన్న భయాలు పోగొట్టేందుకు దోహదపడుతుంది.

– డి.శమాన్, 4వ తరగతి, రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్, వీడీఓస్ కాలనీ

పోటీ పరీక్షలకు దోహదం..



వివిధ పోటీ పరీక్షలకు దోహదపడేలా మ్యాథ్ బీ ప్రశ్నాపత్రం ఉంది. ఇలాంటి పరీక్షలను పాఠశాల స్థాయిలో నిర్వహించి సాక్షి విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. భవిష్యత్తులో మేం ఏ పోటీ పరీక్షలనైనా రాయగలం అనే నమ్మకం కలిగింది.

– ఎం.లాస్య, 7వ తరగతి, బీబీఎం స్కూల్

భయం పోయింది..



గణితం అంటే భయం ఉండే నాకు ఈ పోటీ పరీక్ష వల్ల పోయింది. సులువైన పద్ధతుల్లో లెక్కలు చేయడం నేర్చుకున్నా. తరుచూ ఇటువంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల భవిష్యత్‌లో ఎలాంటి పోటీ పరీక్షలనైనా ఎదుర్కోవచ్చు. సాక్షికి ధన్యవాదాలు.

– వి.చేతన, 5వ తరగతి, బ్లూమింగ్ మైండ్స్ సీబీఎస్ఈ స్కూల్, బల్లేపల్లి

గణితంపై ఆసక్తి పెరిగింది..



మ్యాథ్ బీ పరీక్ష రాయడంతో గణితంపై ఆసక్తి పెరిగింది. సమస్యలు ఏ విధంగా సాధించాలో అవగాహన వచ్చింది. గణితంపై పట్టు సాధించడానికి ఈ పరీక్ష దోహదపడింది. పాఠశాలల్లో నేర్పిస్తున్న అంశాలకు తోడుగా సాక్షి మ్యాథ్ బీ బాగా ఉపయోగపడింది.

– పి.సాకేత్, 8వ తరగతి, బ్లాసమ్స్ హైస్కూల్

ఆనందంగా ఉంది..



మ్యాథ్ బీ పరీక్షను రాయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. పరీక్షలను ఏ విధంగా రాయాలనే అంశాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. భవిష్యత్తులో ఎంతటి పరీక్షలైనా రాయగలననే విశ్వాసం కలిగింది. సాక్షి మీడియా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షలను నిర్వహించడం అభినందనీయం.

– బెన్నీ భవేష్, 6వ తరగతి, హార్వెస్ట్ స్కూల్

మరిన్ని పరీక్షలు నిర్వహించాలి..



మ్యాథ్ బీ పరీక్షను చాలా ఆసక్తి రాశాను. ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా చదివి, అర్థం చేసుకొని సులభంగా రాశాను. విద్యార్థులకు దోహదపడే పరీక్ష మ్యాథ్ బీ. ఇలాంటి పోటీ పరీక్షలను మరిన్ని నిర్వహించాలని సాక్షిని కోరుతున్నాను. సాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– కె.లక్షిత శ్రీ, 5వ తరగతి, మిలినియం స్కూల్

ఇందిరమ్మ రాజ్యస్థాపనే లక్ష్యం..

కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మంరూరల్: ఆరెంపులలో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: అధికార అహం, డబ్బు మదంతో ఏదైనా చేయొచ్చని, ఎంత డబ్బైనా ఖర్చు చేసి మూడోసారి సీఎం కావాలని చూస్తున్న కేసీఆర్‌కు ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెబుతారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం, ఆరెంపుల, చింతపల్లిలో ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలేరులో ఇంతకాలం నలుగురు ఎమ్మెల్యేలు రాజ్యమేలారని, అందులో ఒకరు అసలు ఎమ్మెల్యే అయితే మిగతా ముగ్గురు ఆయన అనుచరులే షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరించి ప్రజలను అష్ట కష్టాల పాలు చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోకినేపల్లి కొండల్ పొంగులేటికి సంఘీభావం తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్‌కు చెందిన 200 మంది పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ చింతమళ్ల పద్మ, నాయకులు బండి జగదీశ్, చింతమళ్ల రవికుమార్, మద్దినేని స్వర్ణకుమారి, శంకర్, శ్రీసిటీ ఎండీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఖమ్మంరూరల్/కూసుమంచి: ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌కు చెందిన వంద కుటుంబాలు, కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండా, బోడియాతండా గ్రామ సర్పంచ్‌లు జర్పుల అనసూర్య, భూక్యా రాణిలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూసుమంచి మండలం నుంచి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల శ్రీనివాస్ నాయక్, ఆత్మా కమిటీ డైరెక్టర్ ఐతగాని రాంగోపాల్, జీళ్లచెరువు ఆలయ మాజీ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ, మత్స్యశాఖ చైర్మన్ ముద్రబోయిన వెంకటనర్సయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు దాదాపు 300 మంది కాంగ్రెస్ చేరారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, రామసహాయం వెంకటరెడ్డి, జూకూరి గోపాల్‌రావు, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, బానోత్ రాములు పాల్గొన్నారు.

మండలాల్లో ప్రసాదరెడ్డి విస్తృత ప్రచారం



నేలకొండపల్లి: రాయగూడెంలో కాంగ్రెస్‌లో చేరిన వారితో ప్రసాద్‌రెడ్డి

కూసుమంచి/ నేలకొండపల్లి/ఖమ్మంవన్‌టౌన్/తిరుమలాయపాలెం: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి మండలాల్లో విస్తృతంగా పర్యటించి గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేశారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో ఎన్నికల పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పొంగులేటిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాగా ప్రసాదరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయగూడెంలో 40 కుటుంబాలు, తిరుమలాయపాలెం మండలం కేశ్వాపురంలో సాయి గణేష్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో రూరల్ డివిజన్ నాయకుడు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యాన 40 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈశ్వరమాదారం సర్పంచ్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి, నాయకులు ఎండీ హఫీజుద్దీన్,ఎంపీటీసీ సభ్యుడు మాదాసు ఉపేందర్,వెంకటరెడ్డి, లింగారెడ్డి, భీష్మాచారి, శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, అంజిరెడ్డి, రాంబాబు, సుందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ 58వ డివిజన్ రాపర్తినగర్‌లో పార్టీ నాయకుడు శెట్టి రంగారావు ఆధ్వర్యాన మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులు తోటకూర శివయ్య, ఉపేందర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, చారి, వాలబోయిన వెంకటేశ్వర్లు, నల్లమల వేణు, భట్టు గోపి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన నర్సింహారావు, అమర్జహ బేగ్ ఆధ్వర్యాన కూడా పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు.కాగా, బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకుడు బోడేపూడి రాజా మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రేణుకాచౌదరి సమక్షాన కాంగ్రెస్‌లో చేరగా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహ్మద్ జావీద్‌ను కలిశారు.

వేధింపులు సరికాదు..

పోలీసు అధికారులు కాంగ్రెస్ శ్రేణులను వేధించడం సరికాదని ఆ పార్టీ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం 41వ డివిజన్‌కు చెందిన సాబీర్ ఇటీవల బీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరగా, దివ్యాంగుడని కూడా బైండోవర్ కేసు నమోదు చేసి రోజు పోలీసుస్టేషన్‌కు పిలిపిస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఆయన వన్‌టౌన్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులతో మాట్లాడారు. నాయకులు మహ్మద్ ఆష్రఫ్, చావా నారాయణరావు, మిక్కిలినేని నరేందర్, కార్పొరేటర్‌లు కమర్తపు మురళి, మంజుల, కొంగర జ్యోతిర్మయి పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా 'మందపల్లి' పోటీ

కూసుమంచి: రాబోయే ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయటం లేదని ప్రకటించటంతో అభిమానుల నిర్ణయం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నానని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజని అన్నారు. మంగళవారం కూసుమంచిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బీఆర్‌ఎస్‌కు అమ్ముడుపోయారని విమర్శించారు. దీంతో తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. తనకు మద్దతు ఇవ్వాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గొల్లగోపుల లింగయ్య, వెంకటేశ్వర్లు, ఖాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ఓడిస్తాం..

ఖమ్మం మామిళ్లగూడెం: ఇల్లెందు, డోర్నకల్‌లో తమకు టికెట్ రాకుండా అడ్డుకున్న వారికి పాలేరు, కామారెడ్డి, కొడంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడిస్తామని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్ అన్నారు. ఖమ్మంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు బెల్లయ్య నాయక్‌ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మోతీనాయక్, మంగ్లీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంను గెలిపించండి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నియోజకవర్గ సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న యర్రా శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు నగరంలో మంగళవారం ప్రచారం చేశారు. ఈసందర్భంగా పుర ప్రముఖులు మేకల భిక్షంను కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కల్యాణం వెంకటేశ్వరరావు, బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

లంబాడీ మహిళలకు అన్యాయం



మాట్లాడుతున్న అశోక్ రాథోడ్

ఖమ్మం మామిళ్లగూడెం: లంబాడీ మహిళలకు కాంగ్రెస్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రాథోడ్ ఆరోపించారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1.7 లక్షలున్న గోండుల సోదరులకు 7 టికెట్లు కేటాయిస్తే, 30 లక్షలున్న లంబాడీలకు 5 సీట్లు కేటాయించడం సరికాదన్నారు.ఖానాపూర్, ఇల్లెందు నియోజకవర్గంలో లంబాడాలకు కాంగ్రెస్ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాణాప్రతాప్‌నాయక్, దేవిలాల్ నాయక్, అఖిల్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన పీడ కాంగ్రెస్..

బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంఅర్బన్: రాష్ట్రానికి పట్టిన పీడ కాంగ్రెస్ అని, ఆ పార్టీని ఈ ఎన్నికల్లోనూ ఓడించి బుద్ధి చెప్పాలని రాష్ట్ర మంత్రి, ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని 51, 52, 44వ డివిజన్లు, వివిధ సంఘాల బాధ్యులు సంజ్యాల నర్సింహారావు, ఎం.హరినాథ్, దోమకొండ నాగేశ్వరరావు, వెంకట అప్పయ్య ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. గడిచిన నాలుగేళ్లలో పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అర్హులకు అందిస్తోందని తెలిపారు. అయితే, గత ప్రభుత్వాలు ప్రజలు, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని విషయాన్ని గుర్తించి బీఆర్‌ఎస్‌కు మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. కాగా, ఖమ్మంలో తనపై కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి చేసిందేమీ లేకున్నా అబద్ధాలతో మాయ చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే, 42వ డివిజన్‌కు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్‌ను వీడి మోసిన్, కాఫీల్, ఖమర్, అఫ్రోజ్ ఆధ్వర్యాన బీఆర్‌ఎస్‌లో చేరగా మంత్రి పువ్వాడ వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశాల్లో కార్పొరేటర్లు శీలంశెట్టి రమావీరభద్రం, బుర్రి వెంకట్‌కుమార్, పాలెపు విజయ, పొన్నం వెంకటేశ్వర్లు, సూత్రాల శ్రీనివాస్, తిరుమలరావు, జక్కుల లక్ష్మయ్య, పిన్ని కోటేశ్వరరావు, పల్లా రాజశేఖర తదితరులు పాల్గొన్నారు.

నీకు వేసే వారికే ఓటు ఉండాలా?

ఖమ్మం అర్బన్/ఖమ్మం లీగల్: కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసే వారికే ఓటు హక్కు ఉండాలి తప్ప ఇతరులకు ఉండొద్దా అని పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశ్నించారు. నగరంలోని 12, 13వ డివిజన్లలో రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నంజాల రవి ఆధ్వర్యాన జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఉన్నాయని తుమ్మల నాగేశ్వరరావు ఫిర్యాదు చేయడంపై మండిపడ్డారు. ఇక్కడ గెలిచేందుకు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల లక్ష్మీనాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, వల్లభనేని రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. కాగా, పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ లీగల్ సెల్ బాధ్యుడు బిచ్చాల తిరుమలరావు ఆధ్వర్యాన ఎస్సీ, ఎస్టీ, బీసీ న్యాయవాదులు సమావేశమయ్యారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి



కూసుమంచి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేలకొండపల్లి, ఖమ్మంరూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి పలువురిని పార్టీలో చేర్చుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని అన్నారు. అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోమారు తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లి సర్పంచ్ తోళ్ల వెంకటేశ్వర్లు, ఖమ్మంరూరల్ మండలం పెద్దతండాకు చెందిన 14 మంది కందాళ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, సీడీసీ చైర్మన్ లీలాప్రసాద్, పార్టీ సమన్వయ కర్త జీవన్‌కుమార్, నియోజకవర్గం సమన్వయకర్త బానోత్ చంద్రావతి, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

తిరుమలాయపాలెం/కూసుమంచి: వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు మంగళవారం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. తిరుమలాయపాలెంమండలంలోని సుబ్లేడు, బీరోలు, మహ్మదాపురం, జూపెడ గ్రామాల నుంచి పలు కుటుంబాలు,కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పరకాల వెంకన్న, మట్టె లింగయ్య, నాగయ్య, జిల్లా వెంకన్న, చెరుకుపల్లి వెంకటయ్య తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

ముచ్చర్లలో తాగునీటి ఇక్కట్లు..



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల గ్రామంలో తాగునీటి కోసం ఇక్కట్లు పడుతున్నట్లు స్థానికులు ఆరోపించారు. ముచ్చర్ల రంగమ్మ బజారులో గత కొద్ది రోజులుగా మంచినీటి సరఫరా కావడం లేదు. దీంతో మంగళవారం ఖాళీ బిందెలతో స్థానిక మహిళలు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ లూసీని వివరణ అడగగా మంచినీటి రోజూ సరఫరా అవుతున్నా.. కావడంలేదని చెబుతున్నారని, లేని సమస్యను సృష్టించి రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


ఖమ్మం సహకారనగర్/ఖమ్మంస్పోర్ట్స్: ఇటీవల ఖమ్మంలో సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ అండ్ కరాటే – డూ అకాడమీ ఆధ్వర్యంలో నేషనల్ కరాటే చాంపియన్‌షిప్–2023 పోటీల్లో తమ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని మంగళవారం ఆయా పాఠశాలల డైరెక్టర్లు తెలిపారు. నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలోని అభ్యసన సీబీఎస్ఈ పాఠశాల డైరెక్టర్లు నాగేంద్రకుమార్, గొల్లపుడి రాంప్రసాద్, ఎం.చైతన్య కృష్ణలు ప్రతిభ కనబర్చినవిద్యార్థులుప్రవీణ్ సాయి, లికిలేష్ తనయ్, మహ్మద్ అఫ్నాస్ ఫజుల్లాలను అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం విజయ్, ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు. అలాగే వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్‌వీ నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావులు వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వసీకర్, హరినాథ్, ఉదయ్‌కుమార్, వివేక్ రమేష్, అరవింద్‌కుమార్, రుచిత్, యశస్వి, ఆయేషా తదితరులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నగరంలోని బల్లేపల్లి బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాల విద్యార్థులు భానుప్రకాష్, షాకేర్, బి.తరుణ్, బి.ఏకాంత, ఈ.గగన్, అబ్దుల్లా, దీక్షిత, కె.ప్రగీత హర్ష, కె.శ్రీకిరణ్‌రెడ్డి, కె.శ్రీచరణ్‌రెడ్డి, టి.దీక్షిత్‌రెడ్డి, ఎ.రాంచరణ్, జయంత, కె.దీర్ఘ, జూహి, ఎ.వైష్ణవ్ తదితరులు పతకాలు సాధించగా కరస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

నాలుగో రోజు తొమ్మిది నామినేషన్లు..

ఖమ్మంమయూరిసెంటర్ / ఖమ్మంరూరల్: ఖమ్మం, పాలేరు శాసనసభ నియోజకవర్గాలకు నాల్గో రోజు మంగళవారం తొమ్మిది నామినేషన్లు దాఖలయ్యాయి. ఖమ్మం నుంచి నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ ఆదర్శ్ సురభికి, పాలేరు నుంచి ఐదుగురు అభ్యర్థులు ఆర్‌ఓ రాజేశ్వరికి అందజేశారు. ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తరఫున మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, రఘునాథపాలెం జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని ఆర్‌ఓకు అందజేశారు. ఆధార్ పార్టీ అభ్యర్థిగా కుక్కల నాగమణి, స్వతంత్ర అభ్యర్థులుగా పాల్వంచ రామారావు, రమావజ్జల రవికుమార్, మార్కపుడి శ్రీనివాస్ ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే పాలేరులో నియోజకవర్గంలో బీజేపీ నుంచి నున్నా రవికుమార్, అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ ఇన్‌ఫార్మ్స్ పార్టీ నుంచి కుక్కల నాగయ్య, ఇండిపెండెంట్లుగా తెలగమళ్ల రాంబాబు, గుగులోత్ సురేశ్, ఇస్లావత్ రవీంద్రలు నామినేషన్‌లు దాఖలు చేశారు.



ఖమ్మంరూరల్: నామినేషన్ దాఖలు చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్ సిరాజుద్దీన్



ఖమ్మంమయూరిసెంటర్: పువ్వాడ అజయ్ తరఫున మేయర్, జెడ్పీటీసీ ప్రియాంక..